11.37% తగ్గుదల..

జిల్లాలో తగ్గిన పార్లమెంట్ ఎన్నికల ఓటింగ్

- గత అసెంబ్లీ ఎన్నికల సగటు ఓటింగ్ శాతం 86.33
- పార్లమెంట్ ఎన్నికల్లో సగటు శాతం 74.96
- జనగామ సెగ్మెంట్‌లో 85.70నుంచి 74.68 శాతానికి తగ్గుదల
- స్టేషన్‌ఘన్‌పూర్‌లో 86.40 నుంచి 78.77 శాతానికి..
- పాలకుర్తి సెగ్మెంట్‌లో 86.88 నుంచి 71.43 శాతానికి..
- స్ట్రాంగ్ రూమ్‌లకు చేరిన ఈవీఎంలు
- జూన్ 4న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

జనగామ, మే 14 (నమస్తే తెలంగాణ) : ఓటరు తీర్పు ఎటువైపు ఉన్నదో జూన్ 4న జరిగే ఓట్ల లెక్కింపులో తేలనున్నది. అప్పటి వరకు పార్టీల నాయకుల్లో ఉత్కంఠ తప్పని పరిస్థితి నెలకొన్నది. పోలింగ్ ముగియగానే ఎన్నికల ఏజెంట్లు, అధికారుల సమక్షంలో బ్యాలెట్ బాక్సులకు సీలు వేసి వాటిని లెక్కింపు కేంద్రాలకు రాత్రికి రాత్రే తరలించి స్ట్రాంగ్ రూముల్లో భద్రపరిచారు. అయితే జిల్లాలోని అసెంబ్లీ ఎన్నికల్లో పాటిత్తిన ఓటరు పార్లమెంట్ పోలింగ్‌లో ఓటు హక్కును వినియోగించుకునేందుకు పెద్దగా ఆసక్తి చూపలేదు. గతేడాది చివరలో జరిగిన అసెంబ్లీ ఎన్నికల సమయంలో నమోదైన ఓటింగ్‌తో పోల్చితే జనగామ, స్టేషన్‌ఘన్‌పూర్, పాలకుర్తి నియోజకవర్గాల్లోనూ భారీగా పోలింగ్ శాతం పడిపోయింది. అయితే ఈసారి పోలింగ్ సమయాన్ని అదనంగా గంట పెంచినా ఓటు హక్కు వినియోగించుకున్న వారి సంఖ్య తక్కువగా ఉండడం గమనార్హం. ఈమాత్రం పోలింగ్ నమోదు కావడానికి కొంత వాతావరణం కూడా సహకరించినట్లు చెబుతున్నారు. లేదంటే భారీ ఎండలకు జిల్లా ఓటర్లు బయట అడుగు పెట్టే పరిస్థితి కాదని, ఉదయం నుంచి సాధారణ ఉష్ణోగ్రతలు నమోదు కావడంతో కాస్తా ఓటర్లు ఊరట చెందే విధంగా పలు నియోజకవర్గాల్లో ఓటింగ్ శాతం నమోదైంది. మునుపటి కంటే ఈసారి జిల్లాలో ఓటింగ్ 11.37 శాతం తగ్గింది. 2023 అసెంబ్లీ ఎన్నికలతో పోలిస్తే జిల్లాలో పార్లమెంట్ ఓటింగ్ శాతంలో భారీ వ్యత్యాసం కనిపిస్తున్నది. గత అసెంబ్లీ ఎన్నికల్లో సగటు ఓటింగ్ 86.33శాతం ఉంటే పార్లమెంట్ ఎన్నికల్లో సగటు శాతం 74.96గా నమోదైంది. జనగామ అసెంబ్లీ నియోజకవర్గంలో గతంలో 85.70 శాతం పోలింగ్ జరిగితే ఇప్పుడు 74.68 శాతానికి తగ్గింది. స్టేషన్‌ఘన్‌పూర్‌లో నియోకవర్గంలో అసెంబ్లీ ఎన్నికల్లో 86.40 శాతం పోలింగ్ జరిగితే పార్లమెంట్ ఎన్నికల్లో 78.77శాతానికి, పాలకుర్తి సెగ్మెంట్‌లో 86.88 శాతం నుంచి 71.43 శాతానికి తగ్గింది. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లా సగటు ఓటింగ్ 87.48 శాతంగా ఉంటే 2023 అసెంబ్లీ ఈ ఎన్నికల్లో జిల్లా సగటు ఓటింగ్ 86.33 శాతంగా నమోదై 1.15 శాతం ఓటింగ్ తగ్గింతే పార్లమెంట్ ఎన్నికల వరకు వచ్చే సరికి ఏకంగా 11.37శాతం తగ్గింది.

అసెంబ్లీ నియోజకవర్గం (అసెంబ్లీ)	2018 (అసెంబ్లీ)	2019 (పార్లమెంట్)	2024
జిల్లా సగటు ఓటింగ్	87.48	86.33	74.96
జనగామ సెగ్మెంట్	85.58	85.70	74.68
స్టేషన్‌ఘన్‌పూర్	67.5	86.44	78.77
పాలకుర్తి	88.5	86.68	71.43

సెగ్మెంట్ల వారీగా పోలింగ్ శాతం..

జనగామ జిల్లాలో మొత్తం 7,52,395 మంది ఓటర్లు ఉండగా పార్లమెంట్ ఎన్నికల్లో 5,63,975ఓట్లు (74.96శాతం) పోలయ్యాయి. వీటిలో 2,83,496 మంది(76.39శాతం) పురుషులు, 2,80,460 మంది (73.56శాతం) మహిళలు, 19 థర్డ్‌జెండర్ ఓటర్లు(76 శాతం) ఓటు హక్కు వినియోగించుకున్నారు. జనగామ సెగ్మెంట్‌లోని మొత్తం 2,42,771 మంది ఓటర్లు ఉంటే అందులో 1,81,302 మంది (74.68శాతం) ఓటేశారు. వారిలో 90,994 మంది పురుషులు (76.15శాతం), 90,299 మంది మహిళలు (73.25శాతం)మంది, 9 మంది థర్డ్‌జెండర్లు 100శాతం ఓటు హక్కు వినియోగించుకున్నారు. అదేవిధంగా స్టేషన్‌ఘన్‌పూర్ సెగ్మెంట్‌లో మొత్తం 2,54,110 మంది ఓటర్లు ఉంటే అందులో 2,00,158 మంది (78.77శాతం) ఓటేశారు. వారిలో 1,00,819 మంది పురుషులు(80.52శాతం), 99,337 మంది మహిళలు (80.52శాతం), ఇద్దరు థర్డ్‌జెండర్ ఓటు హక్కు వినియోగించుకున్నారు. పాలకుర్తి సెగ్మెంట్‌లో మొత్తం 2,55,514 మంది ఓటర్లు ఉంటే అందులో 1,82,515 మంది (71.43శాతం) ఓటేశారు. వారిలో 1,09,143 మంది పురుషులు(72.53శాతం), 1,09,335 మంది మహిళలు (70.36శాతం), 19 మంది థర్డ్‌జెండర్లు ఓటు హక్కు వినియోగించుకున్నారు.

జిల్లాలో అసెంబ్లీ సెగ్మెంట్ల వారీగా మొత్తం ఓట్లు..పోలైన ఓట్లు

సెగ్మెంట్	మొత్తం ఓట్లు	పోలైనవి	పురుషులు	స్త్రీలు	శాతం
జనగామ	2,42,771	1,81,302	90,994	90,299	74.68
స్టే.ఘన్‌పూర్	2,54,110	2,00,158	1,00,819	99,337	78.77
పాలకుర్తి	2,55,514	1,82,515	91,683	90,824	71.43
మొత్తం	**7,52,395**	**5,63,975**	**2,83,496**	**2,80,460**	**74.96**

కార్గో వాహనంలో ఈవీఎంలను ఎనుమాముల మార్కెట్‌కు తరలిస్తున్న సిబ్బంది

స్టేషన్‌ఘన్‌పూర్‌లో అత్యధిక ఓటింగ్

- ఉమ్మడి వరంగల్ జిల్లాలో మొదటి స్థానం
- 78.77శాతం ఓటింగ్ నమోదు
- సూరారం, మాచిరెడ్డిపల్లిలో 100 శాతం పోలింగ్
- ఎన్నికల సిబ్బంది, ఓటర్లకు ఆర్డీవో కృతజ్ఞతలు
- ఆర్డీవోను అభినందించిన కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా

ఆర్డీవో వెంకన్న

స్టేషన్ ఘన్‌పూర్, మే 14 : ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే మంగళవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలో స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గం అధిక ఓటింగ్ శాతాన్ని నమోదు చేసుకుంది. ఎలాంటి అవాంచనీయ ఘటనలు జరుగకుండా అధిక ఓటింగ్ నమోదు చేసి ఎన్నికల విజయవంతానికి కృషి చేసిన ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి నియోజకవర్గ ఎన్నికల అధికారి, ఆర్డీవో డీఎస్ వెంకన్న కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం ఆయన 'నమస్తే తెలంగాణ'తో మాట్లాడుతూ నియోజకవర్గంలోని 295బూతులలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ప్రశాంతంగా ఓటింగ్ జరిగిందన్నారు. జఫర్‌గఢ్ మండలం సూరారంలోని 261 పోలింగ్ బూత్‌లో 619 ఓట్లకుగాను 619, ఉప్పుగల్లు శివారు మాచిరెడ్డిపల్లిలోని 163(ఏ) పోలింగ్ బూత్‌లో 52ఓట్లకు 100శాతం పోలయ్యాయి. ఇటీవల జరిగిన సాధారణ అసెంబ్లీ ఎన్నికలలో 80.63 శాతం ఓటింగ్ నమోదు కాగా సోమవారం జరిగిన పార్లమెంటు ఎన్నికలలో నియోజకవర్గంలో 78.77శాతం ఓటు నమోదై ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే ప్రథ మ స్థానంలో నిలిచిందన్నారు. ఇందుకు జనగామ జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా అభినందించినట్లు ఆయన తెలిపారు. సోమవారం అర్ధరాత్రి 12గంటల వరకు జిల్లా కలెక్టర్ ఈవీఎంల రిసిప్షన్ సెంటర్ వద్ద ఉన్నారని తెలిపారు. ఎన్నికల అనంతరం ఈవీఎంలను నాలుగు కార్గో వాహనాల ద్వారా వరంగల్‌లోని ఎనుమాముల మార్కెట్‌లో 19ఏ గోదాంలో వరంగల్ జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, జనరల్ అబ్జర్వర్ రన్వీర్‌చంద్ పర్యవేక్షణలో ఉదయం 4గంటలకు భద్రపరచడం జరిగిందని ఆయన తెలిపారు.

పురుషుల ఓటింగ్ అధికం..

స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో మొత్తం 2,54,110 ఓటర్లు ఉన్నారు. వీరిలో పురుషులు 1.25,210, మహిళలు 1,28,898 ఓటర్లు ఉన్నారు. కాగా సోమవారం జరిగిన పార్లమెంట్ ఎన్నికలో మొత్తం 2,00,158 ఓట్లు పోలయ్యాయి. వీరిలో పురుషులు 1,00,819, మహిళలు 99,337మంది ఉన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించినప్పటికీ మహిళల ఓటింగ్ శాతం పురుషుల కంటే తక్కువగా ఉండడానికి కొత్తగా ఏర్పడిన కాం గ్రెస్ ప్రభుత్వంపై నమ్మకం లేకపోవడమే కారణంగా రాజకీయ విశ్లేషకులు చెబుతున్నారు.

ఊపిరి పీల్చుకున్న అధికారులు..

ఎన్నికలకు ఒక రోజు ముందు (అదివారం) ఎన్నికల సిబ్బంది ఎన్నికల సామగ్రితో పోలింగ్ బూతులకు చేరుకున్నాక నియోజకవర్గంలోని పలు మండలాల్లో అకాల వర్షం కురిసింది. సోమవారం కూడా అకాల వర్షం కురిస్తే ఎన్నికల నిర్వహణ, ఎన్నికల సామగ్రి భద్రపరచడం ఇబ్బందిగా ఉండేది. వర్షం కురిస్తే పరిస్థితి ఎంటని ఎన్నికల అధికారులు ఒకింత ఆందోళనకు గురయ్యారు. కానీ వరుణ దేవుడు కరుణించడంతో ఎన్నికల సిబ్బంది ఊపిరి పీల్చుకున్నారు.

కళాశాలల్లో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

జనగామ చౌరస్తా, మే 14 : పదో తరగతి ఫలితాల్లో 7.0 నుంచి 10జీపీఏ సాధించిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, దివ్యాంగ విద్యార్థులు కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం పొందేందుకు ఈ నెల 15నుంచి 30వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి కే దయానంద రాణి మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు, జిల్లా పరిషత్, రెసిడెన్షియల్స్, ఎయిడెడ్, బెస్ట్ అవైలబుల్, నవోదయ, మోడల్, కస్తూర్బా పాఠశాలల్లో చదువుకున్న విద్యార్థులు మాత్రమే కార్పొరేట్ కళాశాలల్లో ప్రవేశం పొందడానికి అర్హులని ఆమె పేర్కొన్నారు. అభ్యర్థులు సంబంధిత ఒరిజినల్స్ సర్టిఫికెట్లు, జిరాక్స్ సెట్, పాస్ ఫొటోలతో ఆన్‌లైన్ వెబ్‌సైట్ ఐడీ https// telanganaepass.cgg.gov.inలో దరఖాస్తు చేసుకోవాలని దయానంద రాణి సూచించారు. ఎంపికైన విద్యార్థుల ధృవపత్రాల పరిశీలన, కళాశాల అలాట్మెంట్ ఆర్డర్‌ను జూన్ 6న విద్యార్థులకు అందజేస్తామన్నారు.

11 మందికి జరిమానా

పోచమ్మమైదాన్, మే 14: వరంగల్ ట్రాఫిక్ పోలీస్‌స్టేషన్ పరిధిలో నిర్వహించిన డ్రంక్ అండ్ డ్రైవ్‌లో 11 మందికి వరంగల్ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ గుర్రపు వీరస్వామి రూ. 18,200 జరిమానా విధించినట్లు ట్రాఫిక్ సీఐ కె.శ్రీధర్ మంగళవారం తెలిపారు.

బస్సు డ్రైవర్ల రెమ్యునరేషన్ తగ్గించొద్దు

జిల్లా ఎన్నికల అధికారికి పలువురి వినతి

కలెక్టర్‌తో మాట్లాడుతున్న బస్సు డ్రైవర్లు

స్టేషన్ ఘన్‌పూర్, మే 14 : పోలింగ్ ప్రక్రియలో భాగంగా ఈవీఎంలను తరలించే బస్సు డ్రైవర్ల రెమ్యునరేషన్‌ను తగ్గించొద్దని పలువురు జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషాను కోరారు. సోమవారం సాయంత్రం పోలింగ్ ముగిసిన అనంతరం రాత్రి ఈ వీఎంలను స్ట్రాంగ్‌రూమ్‌లకు తరలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ స్టేషన్ ఘన్‌పూర్‌కు రాగా పలువురు బస్సు డ్రైవర్లు మాట్లాడారు. ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో బస్సు డ్రైవర్లకు రూ.910 రెమ్యునరేషన్ ఇచ్చారని గుర్తు చేశారు. పార్లమెంట్ ఎన్నికల పోలింగ్ ప్రక్రియలో మాత్రం రూ.520 ఇస్తామనడం సరికాదని పలువురు డ్రైవర్లు ఆవేదన వ్యక్తం చేశారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే ఈసారి కూడా రూ.910 ఇవ్వాలని 62 మంది బస్సు డ్రైవర్లు జిల్లా కలెక్టర్‌ను వేడుకున్నారు. దీనిపై స్పందించిన షేక్ రిజ్వాన్‌బాషా రెండు రోజుల్లో సమస్యను పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు.

ఉపాధ్యాయులపై లాఠీచార్జి అమానుషం : పీఆర్‌టీయూ

ప్రమోద్‌రెడ్డి

పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా నారాయణఖేడ్‌లో పోలింగ్ విధుల్లో పాల్గొన్న ఉద్యోగులపై లాఠిచార్జీ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నట్లు పీఆర్‌టీయూ స్టేషన్ ఘన్‌పూర్ మండల అధ్యక్షుడు గీరెడ్డి ప్రమోద్‌రెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. ఎన్నికల విధుల్లో భాగస్వాములైన పీవో, ఏపీవో, ఓపీవో, సిబ్బందికి ఇవ్వాల్సిన రెమ్యునరేషన్‌ను అన్ని జిల్లాల వారీలాగే ఇవ్వాలని కోరడంతో పోలీసులు లాఠిచార్జీ చేశారని ఆయన ఆరోపించారు. లాఠీచార్జికి కారణమైన అధికారులపై చర్యలు తీసుకోవాలని ప్రమోద్ రెడ్డి ఎన్నికల కమిషన్‌ను కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

జనగామ చౌరస్తా, మే 14 : జనగామ పట్టణ కేంద్రంలోని గిర్నిగడ్డ, గీతానగర్, బాణాపురం, వ్యవసాయ మార్కెట్ యార్డు, వీవర్స్ కాలనీ ఏరియాల్లో బుధవారం ఉదయం 9గంటల నుంచి 10.30గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడుతుందని ఎన్పీడీసీఎల్ టౌన్-1 ఏఈ తెలిపారు. సబ్‌స్టేషన్‌లో మరమ్మతులు, ఫీడర్ బ్రేకర్ కొత్తది ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉన్నందున గంటన్నరపాటు కరెంట్ సరఫరాకు ఆటంకం కలుగుతుందని వారు పేర్కొన్నారు.

పిల్లల వార్డు దారిలో ఏర్పడిన నీటి గుంత

ఎంజీఎం పిల్లల వార్డు దారిలో గుంత

అవస్థలు పడుతున్న తల్లిదండ్రులు

పోచమ్మమైదాన్, మే 14: వరంగల్ ఎంజీఎం దవాఖానలోని పిల్లల వార్డుకు వెళ్లే దారిలో గుంత ఏర్పడింది. ఇటీవల కురిసిన వర్షానికి నీరు నిల్వడంతో సిబ్బందితోపాటు పిల్లల తల్లిదండ్రులు ఇబ్బంది పడుతున్నారు. అలాగే, ఇక్కడే మానసిక రోగుల వార్డు సైతం ఉండడంతో రెండు వార్డుల పేషంట్లు, అటెండెంట్లకు తిప్పలు తప్పడం లేదు. ద్విచక్ర వాహనదారులు మోకాల్లోతు నీటిలో నడుపుకుంటూ ప్రమాదాలకు గురవుతున్నారని రోగుల కుటుంబ సభ్యులు చెబుతున్నారు. వెంటనే అధికారులు స్పందించి తగిన చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

బాటసారులకు మజ్జిగ పంపిణీ

మజ్జిగ పంపిణీ చేస్తున్న ఆర్యవైశ్య సంఘం బాధ్యులు

పాలకుర్తి, మే 14 : అంతర్జాతీయ ఆర్యవైశ్యసంఘం ఆధ్వర్యంలో మంగళవారం మండల కేంద్రంలో మజ్జిగ పంపిణీ చేశారు. వివిధ అవసరాల కోసం ఇక్కడికి వచ్చే బాటసారులకు అందించినట్లు సంఘం నాయకులు తెలిపారు. కార్యక్రమంలో గజ్జి చంద్రమౌళి, రాపాక ఉదయ్, ఉప్పల సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదకరంగా గేట్‌వాల్వ్ సంపు

పెంబర్తి గ్రామ వీధిలోని గేట్‌వాల్వ్

జనగామ రూరల్, మే 14 : మండలంలోని పెంబర్తి 2వ వార్డు, మూడోవార్డు సరిహద్దులోని గేట్‌వాల్వ్ ప్రమాదకరంగా ఉందని స్థానికులు తెలిపారు. చిన్న పిల్లల నుంచి పెద్దవారు సైతం అందులో పడుతున్నారని వారు వివరించారు. గేట్‌వాల్వ్ నిర్మించారు తప్ప దానిపై కప్పు ఏర్పాటు చేయలేదు. దీంతో ఆ వీధిలో వాహనాలకు రాకపోకలకు అనేక మంది ఇబ్బందులు పడుతున్నారని కాలనీవాసులు తెలిపారు. గతంలో ప్రజాప్రతినిధులకు చెప్పినా పట్టించుకోలేదన్నారు. ఇప్పటికైనా గేట్‌వాల్వ్‌పై పై కప్పు ఏర్పాటు చేసి సమస్యను పరిష్కరించాలని వారు సంబంధిత అధికారులను కోరారు.

బచ్చన్నపేటలో భారీగా పోలింగ్

73.66 శాతం నమోదు

బచ్చన్నపేట, మే 14 : పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో మండలంలో సోమవారం జరిగిన పోలింగ్ ఓటర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. 26 గ్రామ పంచాయతీల్లోని 47 పోలింగ్ కేంద్రాల పరిధిలో భారీగా ఓటింగ్ నమోదైంది. సాల్వాపూర్‌లో 1154 ఓట్లకుగాను 852 పోల్ అయ్యాయి. మన్‌సాన్‌పల్లిలో 740కిగాను 539, పడమటిశేశ్వాపూర్‌లో 820కి గాను 602, పడమటిశేశ్వాపూర్‌లో 1041కి గాను 739, లింగంపల్లిలో 1060కి గాను 762, లింగంపల్లిలో 770కిగాను 535, కట్కూర్‌లోని పోలింగ్ కేంద్రాల్లో 1173కి 860, 1249కి 888, ఆలింపూర్‌లోని పోలింగ్ కేంద్రాల్లో 801కి 590, 728కి 539, గంగాపూర్‌లో 496కి 340 ఓట్లు పోలయ్యాయి. నాగిరెడ్డిపల్లిలోని పోలింగ్ కేంద్రాల్లో 797కి 556, 707కి 541, కొన్నెలోని పోలింగ్ కేంద్రాల్లో 1163కి 854, 961కి 708, దబ్బగుంటపల్లిలో 1004కి 692, రామచంద్రాపూర్‌లో 946కి 684, ఇటికాలిపల్లిలోని పోలింగ్ కేంద్రాల్లో 954కి 718, 671కి 529 పోలయ్యాయి. బచ్చన్నపేటలోని పోలింగ్ కేంద్రాల్లో 959కి 658, 619కి 391, 892కి 704, 930కి 674, 1209కి 900, 731కి 548, 713కి 551 ఓట్లు పోలయ్యాయి. బసిరెడ్డిపల్లిలో 642కి 526, కొడవటూరులోని పోలింగ్ కేంద్రాల్లో 874కి 631, 792కి 622, బండనాగారంలో 852కి 614, 563కి 392, కేశిరెడ్డిపల్లిలో 970కి 702, 655కి 491, బోనకొల్లూరులో 605కి 434, తమ్మడపల్లిలో 1049కి 850, చిన్నరామన్‌చర్లలో 804కి 605, 610కి 470, 756కి 492, 667కి 499, నక్కవానిగూడెంలో 713కి 562, పోచన్నపేటలో 725కి 521, 733కి 564, 576కి 455, 603కి 445, 695కి 584, నారాయణపూర్‌లో 759 కి 556, 685కి 475 ఓట్లు పోలయ్యాయని తహసీల్దార్ విశాలాక్షి వెల్లడించారు. మండలంలో మొత్తం ఓట్లు 38,616 ఉండగా, వీటిలో 28,444 పోలయ్యాయని వెల్లడించారు. 73.66 శాతం పోలింగ్ నమోదైందని ఆమె వివరించారు.

రుద్రహోమంలో పాల్గొన్న అర్చకులు, భక్తులు

ఘనంగా మల్లికార్జునస్వామి కల్యాణం

ఐనవోలు, మే 14: ఐనవోలు మల్లికార్జునస్వామి కల్యాణాన్ని ఘనంగా నిర్వహించారు. మంగళవారం మాస సంక్రమణను పురస్కరించుకొని గొల్లకేతమ్మ, బలిజమేడాలమ్మ సమేత మల్లికార్జునస్వామి కల్యాణోత్సవం ఉప ప్రధాన అర్చకుడు పాతర్లపాటి రవీందర్ ఆధ్వర్యంలో వేదమంత్రోచ్ఛారణల మధ్య ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రుద్రాభిషేకం, రుద్రహోమం నిర్వహించారు. ఒగ్గు పూజారులు పెద్దపట్నం వేశారు. కార్యక్రమంలో ఈవో అద్దంకి నాగేశ్వర్‌రావు, అర్చకులు ఐనవోలు మధుకర్‌శర్మ, నందనం మధుశర్మ పాల్గొన్నారు.

బైక్‌ను కారు ఢీకొని యువకుడి మృతి

జనగామ చౌరస్తా, మే 14 : జిల్లా కేంద్రంలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ స్కూల్ ఎదురుగా జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మృతి చెందాడు. జనగామ అర్బన్ సీఐ రఘుపతిరెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. పట్టణానికి చెందిన మునుకుంట్ల రవి(37) సోమవారం రాత్రి బైకుపై ఇంటికి వెళ్తున్న క్రమంలో కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడిన రవిని చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తుండగానే మార్గమధ్యంలో మృతి చెందినట్లు సీఐ తెలిపారు. ప్రమాదానికి కారణమైన కారు డ్రైవర్ దండెం ప్రతాప్‌ను అదుపులోకి తీసుకున్నట్లు పేర్కొన్నారు. మృతుడు స్థానిక ఇండస్ట్రీయల్ ఎస్టేట్ ఏరియాలో కొత్తగా ఇల్లు నిర్మించుకుని భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి ఉంటున్నారు. మృతుడు రన్ ఇండియా ఫౌండేషన్ సభ్యుడిగా కొనసాగుతున్నట్లు సమాచారం.

చికిత్స పొందుతూ మహిళ మృతి

సరళ (ఫైల్)

బచ్చన్నపేట, మే 14 : మండల కేంద్రానికి చెందిన కుందారపు సరళ(47) గుండెపోటుతో దవాఖానలో చికిత్స పొందుతూ మృతి చెందింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. సరళకు సోమవారం ఛాతీలో రావడంతో కుటుంబ సభ్యులు బాధితురాలిని చికిత్స నిమిత్తం హనుమకొండలోని దవాఖానకు తరలించారు. అక్కడ పరిస్థితి విషమించడంతో చికిత్స పొందుతూ మంగళవారం మృతి చెందింది. మృతదేహాన్ని ఎంపీటీసీ నల్లగోని పుష్పాబాలకిషన్‌గౌడ్, ఆల్వాల రాధాఎల్లయ్య, మాజీ సర్పంచ్ వడ్డేపల్లి మల్లారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ పూర్ణచందర్, కేబీఆర్ ఫౌండేషన్ చైర్మన్ కొండి వెంకట్‌రెడ్డి సందర్శించి నివాళులర్పించారు. మృతురాలి కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు. వారి వెంట మాజీ వార్డు సభ్యులు బుచ్చిరాజు, రమేశ్, నర్సింగరావు, బీఆర్ఎస్ నాయకులు నరేందర్, షబ్బీర్, ఉపేందర్‌రెడ్డి ఉన్నారు.

సీబీఎస్ఈ ఫలితాల్లో రష్మిత ప్రతిభ..

రష్మిత

జనగామ, మే 14 (నమస్తే తెలంగాణ) : సీబీఎస్ఈ పదో తరగతి ఫలితాల్లో జనగామ వికాస్‌నగర్ గీతాంజలి హైస్కూల్ విద్యార్థిని మాదారపు రష్మిత ప్రతిభ చాటింది. 90.2శాతం మార్కులతో అభినందనలు అందుకుంది. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ ప్రసాదరావు, డైరెక్టర్ వివేకానందరావు, ప్రిన్సిపాల్ శిల్పా రష్మితను అభినందించారు.

ఆర్థిక సాయం అందిస్తున్న కోడూరి శివకుమార్‌గౌడ్

అంత్యక్రియలకు ఆర్థిక సాయం

బచ్చన్నపేట, మే 14 : మండలంలోని కొన్నె గ్రామానికి చెందిన యాట వెంకటమ్మ ఆనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న బీఆర్ఎస్ నాయకుడు, సామాజిక సేవా కార్యకర్త కోడూరి శివకుమార్‌గౌడ్ మృతురాలి కుటుంబాన్ని పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటానని హామీ ఇచ్చారు. అంత్యక్రియల కోసం కుటుంబ సభ్యులకు రూ.5 వేలు ఆర్థిక సాయం అందించారు. శివకుమార్‌గౌడ్ మాట్లాడుతూ పేదలకు తనవంతు సాయం అందించేందుకు కృషి చేస్తున్నానని తెలిపారు. ఆయన వెంట వడ్ల నర్సయ్య, భిక్షపతి, బాలరాజు, యాట సత్తయ్య, వెంకటయ్య, రవి, కనుకయ్య, శ్రీకాంత్ ఉన్నారు.

కరపత్రాలు ఆవిష్కరిస్తున్న ప్రకాశ్‌రావు, సభ్యులు

భద్రకాళి కల్యాణాన్ని జయప్రదం చేయాలి

గిర్మాజీపేట, మే 14: పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో గురువారం నిర్వహించనున్న శ్రీభద్రకాళీ భద్రేశ్వరుల కల్యాణోత్సవాన్ని విజయవంతం చేయాలని సంఘం అధ్యక్షుడు, మాజీ మేయర్ గుండా ప్రకాశ్‌రావు పిలుపునిచ్చారు. మంగళవారం ఆయన ఆర్ఎన్‌టీ రోడ్డులోని పట్టణ ఆర్యవైశ్య సంఘం కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కల్యాణానికి సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. గురువారం ఉదయం రథోత్సవం, కుంకుమ పూజ, అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు చెప్పారు. ఆవాపా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనుపునూరి వీరన్న, ప్రోగాం కన్వీనర్లు మల్యాల వీరమల్లయ్య, అయితా గోపీనాథ్ పాల్గొన్నారు.

శ్వేతార్కుడికి సిరిసిల్ల రాజయ్య పూజలు

కాజీపేట, మే 14: కాజీపేట పట్టణంలోని శ్వేతార్క మూలగణపతి దేవాలయంలో మంగళవారం తెలంగాణ ఫైనాన్స్ చైర్మన్ సిరిసిల్ల రాజయ్య ప్రత్యేక పూజలు చేశారు. ఆయనకు పూర్ణకుంభం, వేదమంత్రోచ్ఛారణలతో అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం అయినవోలు సాయికృష్ణ శర్మ మంత్రోచ్ఛారణల మధ్య అర్చకుడు రాజయ్యకు ప్రత్యేక పూజలు చేశారు. 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రమా-రవీందర్ యాదవ్, రేపల్లె రంగనాథ్ ఉన్నారు.

శతాబ్ది ఉత్సవాలకు చర్చి సిద్ధం

చెన్నారావుపేట, మే 14: తిమ్మరాయిన్‌పహాడ్ 1924 ఏర్పడిన చర్చి శతాబ్ది ఉత్సవాలకు ముస్తాబైంది. గ్రామంలో బుధవారం నుంచి మూడు రోజులపాటు వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు రెవా ఫాదర్ యాగారెడ్డి మంగళవారం తెలిపారు. పునీత రాయప్ప ఉత్తర తెలంగాణలోనే అతిపెద్ద చర్చిగా అవతరించిందన్నారు. బుధవారం గ్రామంలో మరణించిన వారి ఆత్మల నిత్య విశ్రాంతి కోసం సమష్టి దివ్య బలిపూజ, గురువారం వీధుల్లో కొవ్వొత్తులతో ర్యాలీ, దివ్య ప్రసాద ఆశీర్వాదం, శుక్రవారం పీఠాధిపతులతో ఆశీర్వాద ప్రార్థన ఉంటుందని ఆయన తెలిపారు.

NAMASTHE TELANGANA CLASSIFIEDS
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

RECRUITMENT

jobs Apply Now!

★Pen, Pencil Company, Educated, Unemployed Girls/Boys, Male/Female, House Wife Earn 24500-64500 Packing Work at Home 9034548725, 9728230253
NT-3277

CHANGE OF NAME

★I, RAHIM BHAI MISTRY, R/o. H.No. 8-8-68, Khoja Mohalla, GR Gutta, Warangal, Telangana, Pin-506 002, have Changed My Name as "RAHIM MISTRY" for future purpose.
NT-327628

CHANGE OF NAME

I, M.MANASA